1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | ఏప్రిల్ 18 , 2024 | www.navatelangana.com

గురుకుల విద్యార్థి కుటుంబాన్నిఆదుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని గతంలో అస్వస్థతకు గురై మృతి చెందిన ఆరో తరగతి చదువుకునే విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్రప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ మధ్య గురుకుల పాఠశాలలో తరచూ ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయని అన్నారు ప్రభుత్వం దీనిపై దృష్టి సారించడం లేదని ప్రభుత్వాధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని అన్నారు మృతి చెందిన విద్యార్థి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలన్నారు.

19న నామినేషన్‌కు వేలాదిగా తరలిరండి

నవ తెలంగాణ -నార్కట్ పల్లి



భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీచేస్తున్న ఎండి.జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి ఈ నెల 19న భువనగిరికి ప్రతి గ్రామం నుంచి వేలాదిమంది తరాలి రావాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆ పార్టీ మండల కార్యదర్శింలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల పక్షాన పార్లమెంటు లో మాట్లాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపితే ప్రజా సమస్యలపై నిలదీస్తారని తెలిపారు. పేద ప్రజల నాయకుడికి ఓటు వేస్తే పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న కెవిపిఎస్ మండల కార్యదర్శి దండు రవి ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఆమనగంటి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అస్త్రశస్త్రాలతో... ప్రచారానికి సిద్ధం





గెలుపే లక్ష్యంగా పావులు!

రాజకీయ చైతన్యానికి మారుపేరుగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ప్రధాన పార్టీలు ఫోకస్ పెంచాయి. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలు ప్రతివ్యూహాలకు పదును పెడుతున్నాయి. అస్త్రశస్త్రాలతో ప్రధాన పార్టీలన్నీ క్షేత్రస్థాయిలో జోరు పెంచాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఉమ్మడి జిల్లాలోని నల్గొండ, భువనగిరి పార్లమెంటు స్థానాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. గెలుపు కోసం ఎత్తుకు పైఎత్తులు వేస్తుండటంతో పోటీ ఆసక్తి రేకెత్తిస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ల నేతల మాటల తూటాలు పేలుతుండడంతో రాజకీయం వేడెక్కుతోంది. రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలతోనే కరువు వచ్చిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. గత పదేళ్లలో రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నేతలు దోచుకుని దివాలా తీయించారని కాంగ్రెస్ విమర్శిస్తోంది.

- అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తితో కాంగ్రెస్
- సర్కార్ వైఫల్యాలే ప్రధాన ఏజెండాగా బీఆర్ఎస్
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను వివరిస్తూ సీపీఐ(ఎం) ప్రచారం
- మోడీ సభకు బీజేపీ సన్నాహాలు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన కాంగ్రెస్.. అదే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లోనూ విజయం సాధించేలా వ్యూహరచన చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఈ రెండు సీట్లలో విజయం సాధించిన కాంగ్రెస్..ప్రస్తుత అధికారంలో ఉన్న నేపథ్యంలో రెండింటిలోనూ గెలుపు ధీమాతో ప్రజల్లోకి వెళ్తోంది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాల్లో 11 సీట్లు కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నాయి. సంస్థాగతంగా బలంగా ఉండటం, రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో హస్తం పార్టీ ప్రచారంలో జోరందుకుంది. అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారీగా ముఖ్య కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తోంది. ఈ నెల 24న నామినేషన్ వేసేందుకు అభ్యర్థి రఘువీర్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా నల్లగొండలో భారీ బహిరంగ సభ ఏర్పాటుకు చేసి సత్తా చాటాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇక భువనగిరిలో ఎన్నికల గెలుపు బాధ్యతను భుజాన వేసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ముఖ్య నేతలు కార్యకర్తలతో సమావేశాలు జరుగుతున్నాయి. ఈనెల 22వ తేదీన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేసేందుకు రెడీ అవుతున్నారు. అదే రోజు భువనగిరిలో సీఎం రేవంత్ రెడ్డితో భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, గత బీఆర్ఎస్, మోడీ సర్కార్ విధానాలపై కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది.

సర్కార్ వైఫల్యాలే ప్రధాన ఏజెండాగా బీఆర్ఎస్

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నైరాశ్యంలో ఉన్న కార్యకర్తలను పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ నేతలు సిద్ధం చేస్తున్నారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు జరుగుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహలతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డిలు క్యాడర్‌కు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో నెలకొన్న కరువుతో పాటూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని క్షేత్రస్థాయిలో వివరిస్తూ బీఆర్ఎస్ విమర్శల దాడిని పెంచుతోంది. నల్గొండలో పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఈనెల 23న, భువనగిరిలో అభ్యర్థి క్యామ మల్లేశ్ ఈ నెల 22న నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. రెండు లోక్‌సభ స్థానాల్లోనూ గులాబీ దళపతి కేసీఆర్ చేపట్టనున్న బస్సుయాత్రకు కార్యాచరణను రూపొందిస్తున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల వైఫల్యాలను ఎండగడ్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్న సీపీఐ(ఎం)
నేడు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ నామినేషన్

గతంలో గెలిచిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు భువనగిరికి చేసిందేమీ లేదని, వారి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సీపీఐ(ఎం) ప్రచారంలో ముందుకు సాగుతోంది. సీపీఐ(ఎం)ను గెలిపిస్తే ప్రజలకు ఏం చేస్తుందో చెబుతున్నారు. బీజేపీ మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించే విధానాలపై, పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు, నేడు సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండి. జహంగీర్ నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నారు.

మోదీ పాలనను వివరిస్తూ బీజేపీ

ఎట్టిపరిస్థితుల్లోనూ ఉమ్మడి జిల్లాలో పాగా వేయాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోంది. నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు ధీటుగా క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేస్తోంది. నల్లగొండలో పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి.. ఈనెల 22వ తేదీన నామినేషన్ వేసేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. భువనగిరిలో పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కూడా ఈనెల 23వ తేదీన నామినేషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. రెండు స్థానాల్లో నామినేషన్ దాఖలు కార్యక్రమాలకు కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై విమర్శలు దాడి చేస్తోంది. చౌటుప్పల్‌లో ప్రధాని మోదీతో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

ప్రభుత్వాస్పత్రిలో మంత్రి ఆకస్మిక తనిఖీ



- చాలా కంజస్టెడ్ గా.. హాస్టల్ లా ఉంది
- పది రోజులుగా లిఫ్ట్ పని చేయకపోవడం ఏంటి? రెండు రోజుల్లో రిపేర్ కావాలి
- వెయిటింగ్ హాల్ ను త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లాకేంద్ర ప్రభుత్వాస్పత్రిని బుధవారం రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మాత శిశు కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలు, డెలివరీ పేషెంట్లకు కావలసిన వసతుల పై ఆస్పత్రి సూపరింటెండెంట్ నిత్యానంద్, సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం విధుల్లో ఉన్న గైనకాలజిస్ట్‌లతో మాట్లాడారు. ఎంతమంది పేషెంట్ లు రోజు వస్తున్నారు? నార్మల్ డెలివరీల సంఖ్య ఎంత? గైనకాలజిస్ట్‌లు ఎంతమంది పనిచేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ రికార్డులను పరిశీలించారు. ఎంసిహెచ్ బిల్డింగ్ కంజస్టెడ్ గా ఉంది. ఓ హాస్టల్ కు, కిరాణా షాప్ కు వెళ్లినట్టుగా ఉంది. పేషెంట్ సహాయకుల కోసం బయట వెయిటింగ్ రూమ్ కూడా లేదా అని అన్నారు. కావలసిన నిధులను ఏర్పాటు చేస్తామని నెలన్నర లోపు వెయిటింగ్ హాల్ ను పూర్తి చేయాలని, మరుగుదొడ్లను కట్టించాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో లిఫ్ట్ పనిచేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పది రోజులుగా లిఫ్ట్ పనిచేయకపోవడమేంటి? మీరంతా ఏం చేస్తున్నారు. ఇంకా పాత జమానా లోనే ఉన్నారా అంటూ మండిపడ్డారు. రెండు రోజుల్లో లిఫ్ట్ ను బాగు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ రమేష్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, ఆస్పత్రి ఆర్ఎంఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇక్కడే ఫైనల్ చేస్తా... కంగారు పడకండి

జీతాలు పెంచి ఇవ్వాలని కోరుతూ నల్లగొండ జీజీహెచ్ లో పనిచేస్తున్న సుమారు 30 మంది ఔట్సోర్సింగ్ కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీకి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి తమ ఆవేదనను వెల్లడించారు.వేతనాలను తక్కువగా ఇస్తున్నారని వేతనాలు పెంచి ఇప్పించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీతాలు పెంచి ఇస్తనేమో ఇచ్చింద్రు. లేదంటే ఈ ఏజెన్సీ ని కూడా క్యాన్సల్ చేయించి నేరుగా జీతాలు ఇప్పిస్తా. ఎన్నికల కోడ్ కూడా అయిపోయినాక నెలలో రెండు, మూడు సార్లు ఇక్కడికి వస్తా. ఇక్కడే ఫైనల్ చేసి పోతా. మీరు కంగారు పడకండి. మీరు బాగుంటేనే అన్ని బాగుంటాయి అని అన్నారు. జీతాల విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల కార్మికులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అమ్మనబోలు వైపు నుండి నార్కట్‌పల్లికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం పట్టుకున్నారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేన్‌కు తరలించి ఇసుక ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై నర్ర అంతిరెడ్డి తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- చండూరు



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. బుధవారం గట్టుపల్ మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎండలు తీవ్రత ఉండడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని వారి సీనియార్టీ ప్రకారం పేర్లను సక్రమంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి నేటికీ అమలు చేయలేద న్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల అకౌంట్లో వెంటనే డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, గట్టుపల సిపిఎం మండల కమిటీ సభ్యులుకర్నాటి సుధాకర్, అచ్చిన శ్రీనివాస్, ఖమ్మం రాములు, సిపిఎం గ్రామ నాయకులు గిరి బిక్షం, నరసింహ, వల్గూరి జంగయ్య, నగేష్, బోయపల్లి మల్లయ్య, నరసింహతదితరులు పాల్గొన్నారు.

మోడీ గ్యారంటీ పేరుతో మరోసారి మోసం


కేతపల్లి


చిట్యాల


చండూరు

- సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-కేతపల్లి

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మోడీ గ్యారంటీ పేరు తో మరో మారు ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నార సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాల తరపున పోరాడే వ్యక్తి ఎండి .జహంగీర్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. గత ఎన్నికల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి వ్యక్తి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు మాట ఇచ్చిన ప్రధానమంత్రి మోడీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మండల కమిటీ సభ్యులు ఊర ఎల్లయ్య సతీష వెంకన్న రాములమ్మ పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గసీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ఈ నెల 19 వ తేదీన వేయనున్న నామినేషన్ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం జహంగీర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రంలో జరిపే నామినేషన్ అనంతరం ఉదయం పదకొండు గంటలకు రోడ్ షో,సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సభకు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని చెప్పారు. చిట్యాల మండలం నుండి అధిక సంఖ్యలో నామినేషన్ దాఖలు కార్యక్రమానికి తరలించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండల నాయకులు మాదరబోయిన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు అవిశెట్టి నర్సింహ, చిర్రబోయిన గట్టయ్య, వెంకన్న, రాములు, పెరుమాళ్ళ విజయ్, అవిశెట్టి కిరణ్, బొడ్డు లింగస్వామి, మాదరబోయిన గణేష్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో, ప్రశ్నించే గొంతును, పార్లమెంటుకు పంపాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం గౌడ్ ఓటర్లను కోరారు. బుధవారం మున్సిపల్ పట్టణంలోని పలుకాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో వామపక్ష అభ్యర్థులు లేకపోతే రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ప్రజల మధ్యన ఉంటూ, ప్రజల పక్షాననిస్వార్థంగా నిలిచి, అనేక ప్రజా ఉద్యమాలు చేపట్టి, ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేసి, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పోరాడే వారని అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, కొండయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల దాహార్తిని తీర్చడమే ధ్యేయం

నవతెలంగాణ-కేతపల్లి



పేద ప్రజల దాహార్తిని తీర్చడమే మా ధ్యేయం అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని భీమారం గ్రామంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పెట్రోల్ బంక్ నిర్వాహకులు బడుగుల నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలోని సెంటర్లో చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల దాహార్తిని తీర్చడానికే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, బాటసారులకు, యువతకు ఈ చలివేంద్రం చక్కగా ఉపయోగపడుతుందని, చలివేంద్రం నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంపసాటి కృష్ణయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు నోముల రామకృష్ణ, గొల్ల అనిల్, గడ్డం బచ్చయ్య, కీసరి శ్రీనివాస్, అర్వ కిరణ్, కంపసాటి శ్రవణ్, సోమగాని అశోక్, మల్లు సురేష్, యారా బాలస్వామి, ఉత్తర్ల బాబు, గడ్డం నరేష్, సొడం వేణు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



బైకు అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టుకోవడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన రూపని యాదయ్య (58) చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంకు బంధువుల ఇంటికి చావుకు వెళ్లాడు. తిరిగి మధ్యాహ్నం2:30 నిమిషాల ప్రాంతంలో పేరేపల్లి గ్రామానికి వెళ్లే క్రమంలో బైకు అదుపు రోడ్డు పక్కన గల చెట్టుకు ఢీ కొట్టాడు. దీంతో ఆయనకు తలపగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్గొండ గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపించినట్లు ఎస్ఐ డి.సైదాబాద్ తెలిపారు .

'కాంగ్రెస్‌కే మాదిగల మద్దతు'

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణలో మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని మిర్యాలగూడ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దోసపాటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మిర్యాలగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడలో జరిగిన పార్లమెంట్ సన్నాహక సమావేశం విజయవంతం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాలమూరు జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన భరోసా మరువలేనిదన్నారు. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి దళితులు, గిరిజనులు కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉన్నారన్నారు. మన రాష్ట్రంలో మాదిగ జాతి మద్దతు కాంగ్రెస్ పార్టీకే అని తెలిపారు.

నాగరాజు మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు చెందిన గరిడేపల్లి నాగరాజు మృతి చెందారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 18న గురువారం ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు మిర్యాలగూడ టౌన్ 2 పరిధిలోని 33 కె.వి ఎఫ్బిఐ సబ్ స్టేషన్ నుండి 11 కె.వి ఇండస్ట్రియల్ 1, 11 కె.వి ఎఫ్బిఐ మిర్యాలగూడ ఫీడర్లు నేషనల్ హైవే ప్రక్కన 11 కెవి లైన్ లాగుట కొరకు ఎల్ సి తీసుకుంటునట్లు మిర్యాలగూడ టౌన్-2 సెక్షన్ ఏఈ ఎస్.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఇండస్ట్రియల్ వన్ ఫీడర్ కింద ఉన్న వినియోగదారులకు, ఎఫ్బిఐ, ప్రకాష్ నగర్, బాపూజీ నగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించగలరని కోరారు.



క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర

శ్రీరామనవమి సందర్భంగా నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పినవూర గ్రామం లో బుధవారం లో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను యూత్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకట్ ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అని తెలిపారు. గెలువు ఓటములతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తేర తుకారాం రెడ్డి, తేర లింగా రెడ్డి, రాయబోయిన నాగరాజు, బైరెడ్డి లింగారెడ్డి, తేరా శ్రీనివాస్ రెడ్డి, తేరా వెంకట్ రెడ్డి, ఎలిజాల శ్రీను, నాయిని సత్యనారాయణ, బొనిగ మదన్, బొడ్డు సుధకర్, పలస వెంకటయ్య,నాగరాజు, వినోద్, లోకేష్ ,హెూసన్న ,హేమాద్రి, బద్రి పాల్గొన్నారు.

తుంగతుర్తి మార్కెట్‌చైర్మెన్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డిని శాలువాలతో బుధవారం ఘనంగా సన్మానించారు.అనంతరం. సీతా రామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్మానించిన వారిలో మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దరిపెల్లివీరన్న, గుణగంటి వెంకన్న, కనకటి వెంకన్న, ఆలయ చైర్మెన్ గోరుగంటి రామచందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



తొలితరం కళాకారుడు మైక్ సోమయ్య మృతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలో మొట్టమొదటి టెంట్‌హౌస్ ఓనర్,తొలితరం కళాకారుడు వ్యాపారవేత్త మైక్‌సోమయ్య బుధవారం మరణించారు.ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.తారతమ్య భేదం లేకుండా అన్ని రాజకీయపక్షాలతో కలిసిమెలిసి ఉండే స్వభావం ఆయనది.ఆయన మరణం కళారంగానికి తీరని లోటని పలువురు ఆయన మృతికి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొలిశెట్టి నర్సింహారావు, మాజీ అధ్యక్షుడు గజ్జి ప్రభాకర్, కళాకారులు దొంతగానిసత్యనారాయణ, జాని, సాయిరాం, గంజినర్సింహారావు, మస్తాన్‌అలీ ఉన్నారు.



పెండింగ్ సీఎంఆర్ రైస్ మిల్లులపై ముమ్మర తనిఖీలు

- ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సీఎంఆర్ అందించని కొన్ని రైస్ మిల్లులపై ముమ్మర తనిఖీలు నిర్వహించి పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించామని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16న పెండింగ్ సీఎంఆర్ రైస్‌మిల్లులపై నియమించిన విజిలెన్స్ అండ్ టాస్క్‌ఫోర్స్ టీమ్స్ ముమ్మరతనిఖీలు చేసి పెద్దమొత్తంలో తేడాలను గమనించి, పూర్తి నివేదిక అందించారని తెలిపారు. తిరుమలగిరి, కోదాడ మిల్లులపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్లక్ష్యంగా వ్యవహరించిన మిల్లు యాజమాన్యాలపై ప్రభుత్వ నిర్ణయం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని ప్రతిమిల్లు యొక్క నివేదికలను ప్రభుత్వానికి పంపించనున్నట్టు తెలిపారు. ఇంకా కొన్ని మిల్లుల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ సీఎంఆర్ అందించకపోతే అట్టి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



జిల్లాలో 48 మోడల్ పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ ఏఆర్ఓలను ఆదేశించారు.బుధవారం స్థానిక జూనియర్ కళాశాలలో పోలింగ్‌కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు.ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో 48 మోడల్ పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఆయా కేంద్రాల్లో సంబంధిత ఏఆర్ఓలు నిచ్చితంగా నిశ్చిమైన, ప్రాథమిక కనీస సౌకర్యాలు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆయా మండలాలు, మున్సిపాలిటీలలో సంబంధిత అధికారులు ఏర్పాట్లపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం'

నవతెలంగాణ-తుంగతుర్తి

కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకవిధానాలను అవలంబిస్తూ పూర్తిగా విఫలమయ్యాయని తుంగతుర్తి వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ అన్నారు.బుధవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టడం,ఎన్నికల అనంతరం ప్రజలను నట్టేటా ముంచడమే కాంగ్రెస్,బీజేపీల నైజమన్నారు.మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేష్ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు.కాంగ్రెస్,బీజేపీలకు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు.ఏం సాధించారని ఓట్లు అడుగుతున్నారన్నారు.బీజేపీ ప్రకటించిన మేనిఫెస్టోలో దేశ జనాభాలోని 60 శాతం జనాభా గల బీసీల సంక్షేమం గురించి లేకపోవడం చాలా బాధాకరమన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం వాటిల్లుతుందన్నారు.బీసీల చిరకాల కోరిక అయిన బీసీ రిజర్వేషన్ల పెంపు,బీసీ కుల గణన, మహిళా బిల్లుల్లో బీసీ మహిళలకు వాటా కల్పించడం, బీసీల సమగ్రాభివృద్ధికి సంబంధించి ఏ అంశాలు కూడా మేనిఫెస్టోలో చేర్చకపోవడం చూస్తుంటే బీసీలను అణిచివేయాలనే కుట్రలకు ఆజ్యం పోసినట్లు ఉందన్నారు.బీసీల సంక్షేమాన్ని విస్మరించే పార్టీలకు రాబోయేఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.




నూతనకల్‌లో..



ఆర్గానిక్ బెల్లంపానకం పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రెడ్లకుంట గ్రామంలో శ్రీరామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో ఆర్గానిక్ బెల్లం ఉపయోగించి తయారుచేసిన పానకాన్ని బుధవారం భక్తులకు పంపిణీ చేశారు. గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నూతనకల్

33 కేవీ నూతనకల్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ఎడవెల్లి ఫీడర్ క్రింద చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఎడవెల్లి గ్రామానికి గురువారం ఉదయం 7గంటలనుండి 10గంటలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రణయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులకు పెన్షన్లు ఎప్పుడో..?

- 2022 ఆగస్టులో ఆపిన వెబ్ సైట్
- పెన్షన్ల కోసం అర్హుల ఎదురుచూపులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆసరా పథకాన్ని అమలు చేస్తుంది. ఇందులోభాగంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు,వికలాంగులు, గీతాకార్మికులు, చేనేత, బీడీ కార్మికులకు పింఛన్లు అందజేస్తుంది.గత ప్రభుత్వంలో అర్హులైన లబ్దిదారులకు రాష్ట్ర సర్కార్ కొత్త పింఛన్లను ఎప్పటికప్పుడు మంజూరు చేయలేదు.ఆసరా పెన్షన్ల మంజూరు కోసం 2022 ఆగస్టులో అప్లికేషన్లు తీసుకున్న ప్రభుత్వం నేటి వరకు కొత్తగా అర్హత పొందినవారిని పట్టించుకోలేదు.దీంతో నాటి నుండి భర్తను కోల్పోయి వితంతువులుగా మారినోళ్లు, కొత్తగా సదరం సర్టిఫికెట్లు పొందిన వికలాంగులు, 57 ఏండ్లు నిండినోళ్లు, 50 ఏండ్లు నిండిన బీడీ, గీత కార్మికులు, ఒంటరి మహిళలు పింఛన్లకు నోచుకోలేదు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కొత్త పెన్షన్లు ఇస్తుందేమోనని ఆశగా ఎదురు చూడగా వాళ్ళకి నిరాశే మిగిలింది.

కాగా మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన గాదె గోపయ్య లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు.మూడేండ్ల కింద హైబీపీ కారణంగా పక్షవాతం వచ్చి ఒక కాలు, చేయి పూర్తిగా పనిచేయకుండా పడిపోయాయి. సంపాదించే భర్తకు పక్షవాతం రావడంతో భార్య, ఒక కుమారుడు, ఒక కూతురు దిక్కు దోచని పరిస్థితిలోకి వెళ్లారు. గోపయ్యకు గతేడాది ప్రభుత్వ అధికారులు సదరం క్యాంపులో వికలాంగుల సర్టిఫికెట్ మంజూరు చేసినా.. వెబ్‌సైట్ తెరుచుకోకపోవడంతో నేటికీ పెన్షన్ రావడం లేదు.సదరు గోపయ్య మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి గ్రామానికి పలుఅభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి వచ్చిన ప్పుడు సంబంధింత ధ్రువ పత్రాలతో రాత పూర్వకంగా దరఖాస్తు అంద జేసినా ఫలితం లేకుండా పోయింది.కుటుంబం గడవక జీవనం సాగే విధంగా లేకపోవడంతో గోపయ్య భార్య జ్యోతి కూలినాలి పనులతో ఇద్దరు పిల్లలను భర్తను పోషించడం చాలా కష్టంగా ఉందని తన భర్తకు పెన్షన్ వస్తే తమ కుటుంబానికి ఆసరా అవుతుందని బోరున విలపిస్తూ 'నవతెలంగాణ'కు తెలిపింది.




కన్నుల పండువగా సీతారాముల కల్యాణోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

రెండవ భద్రాద్రిగా ప్రఖ్యాతి గాంచిన తమ్మరలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సీతారాముల కల్యాణోత్సవం కనుల పండువగ నిర్వహించారు.ఎదుర్కోలు ఉత్సవాన్ని వైభవంగా జరిపి ఆలయప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన కల్యాణమండపంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు వేద పండితులు స్వామివార్ల కల్యాణాన్ని అత్యంతవైభవంగా నిర్వహించారు.ఆలయ సంప్రదాయం ప్రకారం కత్రం వంశీయులు స్వామివార్లకు తలంబ్రాలు, పట్టువస్త్రాలను సమర్పించారు.కాగా పట్టణ ప్రముఖులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బత్తినేని వేణుగోపాలరావు ప్రముఖులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు.

నూతనకల్: మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతరామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.స్వామివారి కల్యాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి


కోదాడలో...

పట్టువస్త్రాలను సమర్పించారు.అనంతరం స్వామివారి కల్యాణాన్ని ఆలయ ప్రాంగణంలోని కల్యాణమండపంలో వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.అనంతరం, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి పూర్తిగా మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి ఆర్థిక సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆయా గ్రామాలలో మిర్యాలతో పాటు ఎర్రపహాడ్ లో దేశ్‌ముఖ్ జెన్నారెడ్డి,శ్యామసుందర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో, మండల కేంద్రంలో ఆలయ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వెంకేపల్లితో పాటు ఆయా గ్రామాలలోని ఆలయాలలో స్వామివారి కల్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి,ఆలయ కమిటీ చైర్మెన్ గోరుగంటి రామ చంద్రరావు, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య,నాయకులు దరిపెల్లి వీరన్న,అనంతుల శ్రీనివాస్,ఇరుగు కిరణ్‌కుమార్, కనకటి పల్లవెంకన్న,కనకటి నగేష్, కాసం ప్రసాద్, మెంచుకనకమల్లు, ఉదయ్, సోమనస్సు,రామ్మల్లు, బోయిని మహేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చెరుకు రసం పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని రంగాథియేటర్ చౌరస్తాలో స్వర్ణ భారతిట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రం వద్ద బుధవారం శ్రీరామనవమి సందర్భంగా మండుటెండలో పాదచారులకు దాతల సహకారంతో చల్లటి చెరుకురసాన్ని ట్రస్టు గౌరవ సలహాదారులు పైడిమర్రి. సత్తిబాబు, అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, దాతలు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేపట్టే సామాజిక సేవకు దాతలు ముందుకొచ్చి చేయూతనందించడం అభినందనీయమన్నారు.200 లీటర్ల చెరుకురసాన్ని వెయ్యిమందికి పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకురసం దాత వెంకటేశ్వర నేచురల్స్ బెండ్రా వెంకటేశ్వర్లు,ట్రస్ట్ కోశాధికారి ఇరుకుల్లా చెన్నకేశవరావు, సాంబశివరావు, పైడిమర్రి రామారావు, వేంపాటి పద్మ మధు, హైమావతి,నాగేశ్వర్‌రావు,నరేందర్, గుడుగుంట్ల సాయి, వంగవీటి రంగారావు,తదితరులు పాల్గొన్నారు.



ధర్మాన్ని కాపాడడంలో రామున్ని మించిన దేవుడు లేడు

నవతెలంగాణ-తుంగతుర్తి

ధర్మాన్ని కాపాడడంలో రామున్ని మించిన దేవుడు లేడని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం స్వామి వారి


తుంగతుర్తిలో...

కల్యాణమహోత్సవం అత్యంతవైభవంగా నిర్వహించారు.మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.మంగళవాయిద్యాల నడుమ సీతారామచంద్రస్వామి వారి కల్యాణం అత్యంత శోభాయమానంగా నిర్వహించారు.వేద బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా కల్యాణోత్సవ కార్యక్రమాన్ని వివరిస్తూ పూజ నిర్వహించారు.అనంతరం స్వామి వార్ల కల్యాణోత్సవం అత్యంత శోభాయమానంగా జరిగింది.సీతారామచంద్ర స్వామి వార్లకు తలంబ్రాలు,సమర్పణ అనంతరం భక్తులకు తలంబ్రాల పంపిణీ నిర్వహించారు.స్వామివారికి నివేదించిన ప్రత్యేక తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని, సీతారాముల పవిత్ర బంధం భావితరాలకు ఆదర్శమన్నారు. సీతారాముల విశిష్టతను కొనియాడారు.ఆ సీతారాముల ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి సత్యనారాయణ,పెండెంరామ్మూర్తి,పెద్దబోయిన అజయ్‌కుమార్,కొండరాజు, ఉప్పులరాంబాబు,గంగరాజు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఊరూరా నిర్వహించారు.మట్టపల్లి ఆలయంలో, సాగర్‌సిమెంట్ పరిశ్రమలో ఘనంగా నిర్వహించారు.పెదవీడులో హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు,మఠంపల్లి ఎస్సై వీరాంజనేయులు హాజరయ్యారు.అన్నదానం నిర్వహించారు.ఆయా వేడుకల్లో మట్టపల్లి ఆలయచైర్మెన్ చెన్నూరు మట్టపల్లిరావు,అనువంశికధర్మకర్త చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలోని 17 గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంజనేయ శ్రీరామ దేవాలయాల ముందు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గువ్వల జయమ్మ నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచులు మామిడి చినరాములు, అల్లివీరబాబు, సాగర్ల రామనర్సయ్య, గ్రామపెద్దలు గంటం నారాయణ, సాగర్ల నాగేశ్వర్‌రావు, గంటం రవి తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాలను దేవాలయం నుండి ఊరేగింపుగా తాజామాజీ సర్పంచ్ సాదినేని లీలా అప్పారావు కల్యాణమండపం వద్దకు తీసుకుని రాగా వేదమంత్రాల సాక్షిగా సీతారామచంద్రస్వామి కల్యాణం నిర్వహించారు. అనంతరం వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

మోతె: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో భక్తులు రాములోరి కల్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మెన్ కోల లింగయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, ఎంపీటీసీ మద్ది మధుసూదన్‌రెడ్డి,పీటలమీద కన్మంతరెడ్డి దిలీపురెడ్డి దంపతులు, కారింగుల జగన్ దంపతులు,కారింగుల సైదులు, తాటికొండ సోమిరెడ్డి,బట్టిపల్లి మధుసూదన్, సైదులు, రాచకొండ సోమయ్య, నిమ్మల ప్రభాకర్‌రెడ్డి,మండవశ్రీను, మండవరాము, బొడ్డు వెంకన్న పాల్గొన్నారు.

తిరుమలగిరి : ధర్మానికి ప్రతిరూపం శ్రీరాముడు అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. తిరుమలగిరి మండలకేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో, పాత గ్రామంలో, మండలంలోని వెలిశాల గ్రామంలోని శ్రీ రాముల వారి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించారు. అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేష్, మున్సిపల్ చైర్‌పర్సన్‌చాగంటి అనసూయ రాములు, రజనీకాంత్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, జిల్లా నాయకులు సుంకర జనార్ధన్, మూల అశోక్‌రెడ్డి, నాయకులు పాలకుర్తి రాజయ్య, పేరాల వీరేష్, కౌన్సిలర్ ప్రియలత రామగౌడ్, దాచేపల్లి వెంకన్న, ఎల్సోజు నవీన్,ఫత్తేపురం సుధాకర్, సామా ఆంజనేయులు, సురేష్, గాదరబోయినలింగయ్య, వెలిశాల గ్రామ మాజీ సర్పంచ్ వీరయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవాలయంలోనూ, అన్ని వీధుల్లోనూ, మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వాడవాడల సీతారాముల విగ్రహాలను ప్రతిష్ఠించి సీతారాముల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, స్థానికులు, భక్తజన కమిటీలు, భక్తులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో సీతారాముల కల్యాణం వేద పండితులచే కన్నులపండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని దూపహాడ్ గ్రామంలో నూతన శ్రీ సీతారామచంద్ర దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణమహోత్సవం దేవాలయ నిర్మాణకర్త, మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వర్‌రావు,ధర్మపత్ని స్వాతి ఆధ్వర్యంలో వేద పండితులు ఇటువంటి హరిప్రసాద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిట్టు రాంబాబు నాగరాణి, మసనం మధుపద్మ, పిన్నినిశోభన్‌బాబు అనిత, బైరెడ్డి నాగార్జున్‌రెడ్డి,


సూర్యాపేటలో..

విజయమ్మ, కీత సరోజనమ్మ సైదులు, వీరభద్రం, కేశయ్య, శేఖర్,సైదయ్య, భద్రయ్య, నాగయ్య, నిఖిల్, కోటయ్య, రాజేష్, గణేష్, గుండు నారాయణ, బిట్టు సోమయ్య,ధనలక్ష్మీ, సావిత్రమ్మ, లక్ష్మమ్మ, ధనమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్: సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లోని రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణమహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.వెంకట్రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామనవమి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



'వేలాదిగా తరలిరండి'

నవతెలంగాణ-రాజపేట

భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి ఈ నెల 19న వేలాదిమందిగా తరలి రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు పిలుపునిచ్చారు. బుధవారం రాజాపేటలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపితే ప్రజా సమస్యలపై నిలదీస్తారని తెలిపారు. సీపీఐ(ఎం)కు ఓటేస్తే గతంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కమ్యూనిస్టులు దేనని అన్నారు. నేడు పెట్టుబడుదల దారుల చేతుల్లోకి అధికారం వెళ్తే దేశాన్ని దోపిడీ చేయడానికి చూస్తారని పేద ప్రజల నాయకుడికి ఓటు వేస్తే పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి నాయకులు కటికల రామచంద్రం పబ్బోజు రాధమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ఎన్నికల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎం

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం నేడు మండల కేంద్రంలోని జెఎస్ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 12 గంటలకు మండల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎన్నికల ఇంచార్జ్ వేణుగోపాల్ యాదవ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డిలు హాజరవుతున్నారని, పార్టీ ప్రజా పతినిధులు, మండల నాయకులు అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందడి అనంతరెడ్డి, ముద్దసాని సిద్దులు గౌడ్, జన్నాయికోడే నగేష్, పరకాల అంజయ్య గౌడ్, దొంతర పోయిన భాస్కర్, పోతగాని మల్లేశం పాల్గొన్నారు.

హస్తం గూటికి బీఆర్ఎస్ నేతలు !

- వలసలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్
- క్యాడర్ బుజ్జగింపుల్లో బీఆర్ఎస్
- పదవులే పరమావధి అంటున్న కార్యకర్తలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఆ పార్టీ క్యాడర్ నిరుత్సాహంతోనే ఉంది. పదవులే పరమావధిగా భావించే బీఆర్ఎస్ ముఖ్య నేతలు కొంతమంది ఇప్పటికే పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి. ఆ పార్టీ నుంచి గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులు పదవీకాలం ముగియడంతో ఎటూ పాలు పోనీ స్థితిలో ఉన్న తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన ఆశలు చిగురింప చేశాయి. పార్లమెంట్ ఎన్నికలు అవ్వగానే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తామన్న సీఎం ప్రకటనకు తోడు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు బాధ్యతలను భుజాన వేసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన తాజా మాజీ సర్పంచులు, ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీలకు తిరిగి పదవుల ఆశ చూపుతూ హస్తం గూటికి చేరాలని ఫోన్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో రాష్ట్రస్థాయిలోనే మంత్రుల స్థాయి నాయకులు వలసలకు పాల్పడుతుండడంతో అందులో తామెంత అనుకుంటున్న గ్రామ, మండల స్థాయి నాయకులు వలసలకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. నారాయణపురం మండలంకు చెందిన కొంతమంది సర్పంచులు ఎంపీటీసీలతో పాటూ నియోజకవర్గంలోని మర్రిగూడెం, చౌటుప్పల్, చండూరు, మునుగోడు తదితర మండలాలకు చెందిన కొంతమందిని హైదరాబాదులోని తన నివాసానికి పిలిపించుకొని మాట్లాడినట్లు ప్రచారం జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు కోరుకున్న పదవులు ఇచ్చే బాధ్యత నాది అని పక్కాగా హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థులే గెలుపొందే అవకాశమున్నందున బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు తిరిగి పదవుల ఆశిస్తున్న వారు కాంగ్రెస్ గూటికి చేరేందుకు సిద్ధమవుతున్నారు.



వలసలను నివారించకపోతే పార్టీ ఖాళీ అవ్వడం ఖాయం అని భావించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు రంగంలోకి దిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజగోపాల్ రెడ్డిని కలిసిన వారిలో కొంతమందిని పిలిపించుకొని బుజ్జాదింపులు చేపడుతున్నట్లు తెలుస్తుంది. అధికారంలో లేని బిఆర్ఎస్ లోనే ఉంటే తమ రాజకీయ భవిష్యత్తు ఏంటి ? అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్న పరిస్థితి కనబడుతోంది. ఎన్ని బుజ్జగింపులు చేసినా కింది స్థాయి నాయకులు పైకి సరే అని చెప్తూనే లోలోపల హస్తం గూటికి చేరేందుకు ఎవరి ప్రయత్నాలు వారు కొనసాగిస్తున్నట్టు సమాచారం. ఆలస్యం చేస్తే తాము ఆశిస్తున్న పదవుల స్థానంలో మరెవరన్న వచ్చి ఆక్రమిస్తారోననే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.

అడ్డుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ కార్యకర్తలు

10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సంతోషిస్తూ ఇప్పటికే ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ పదవులను ఆశిస్తూ పార్టీ కోసం పనిచేస్తున్న తమ పరిస్థితి ఏంటని కాంగ్రెస్ కిందిస్థాయి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో లేకున్నా పార్టీ కోసం పనిచేసిన తమకు వలస నాయకులతో పదవీ గండం ఏర్పడనుందా ? అని ప్రశ్నించుకుంటున్నారు. అట్లాంటి పరిస్థితులు ఎదురైతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధపడాతామని బహిరంగంగానే చెబుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి వలస వచ్చే నాయకులు కాకుండానే గ్రామాల్లో ఒక్కో పదవికి 5 నుంచి 10 మంది ఎవరికి వారే తను ఈ పదవికి పోటీ చేస్తానని పోటీపడుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి. పదేళ్లుగా ఆశిస్తున్న తమకు కాకుండా వలస నాయకులకే పదవులు కట్టబెడితే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించుకుంటున్నారు. మొదట్లోనే బీఆర్ఎస్ నాయకుల వలసలను అడ్డుకునేందుకు పలు రకాలుగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. అయినా బీఆర్ఎస్‌ను ఖాళీ చేస్తూ కాంగ్రెస్‌ను పెంచుకునే లక్ష్యంలో భాగంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ముందుకు వెళ్తున్నట్టు తెలుస్తుంది. బిఆర్ఎస్ లో పదవులు అనుభవించి కాంగ్రెస్‌లో చేరి తిరిగి పదవులు అనుభవించేందుకు వస్తున్న వారికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సహకరిస్తారా లేదా అని వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.



నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే
- కలెక్టరేట్లో మీడియా సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలకు నేటి(18వ తేదీ) నుంచి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే జెండగే తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఆయన మీడియా ప్రతినిధులతో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరించారు. ఈనెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు జిల్లా కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. 21న ప్రభుత్వ సెలవు సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ఉండదని తెలిపారు. 26 వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, నామినేషన్ల ఉపసంహరణకు 29వ తేదీ చివరి తేదీ అని, వచ్చే మే నెల 13వ తేదీ పోలింగ్, జూన్ 4వ తేదిన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల వరకు గరిష్టంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని, పోటీ చేసే అభ్యర్థులు ఫామ్ 26లో అన్ని వివరాలను పూరించి నామినేషన్ దాఖలు చేయాలన్నారు. ఫామ్-26 ద్వారా అఫిడవిట్ దాఖలు చేయాలని, అఫిడవిట్లో విద్యార్హతలు, కేసులు, క్రిమినల్ యాంటిసిడెంట్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు జనరల్ అభ్యర్థులు 25 వేల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అందులో సగం డబ్బులు సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని, కుల ధృవీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. గుర్తింపు పొందని రాజకీయ పార్టీ, అలాగే స్వతంత్ర అభ్యర్థులను మాత్రం పదిమంది ప్రతిపాదించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల ఖర్చు నిర్వహణ కోసం ఏదేని జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలన్నారు. నామినేషన్ వేసే ముందు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై ఎవరైనా సి -విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చునన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ మే 13వ తేదీన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ మీడియా ముఖంగా ప్రజలను కోరారు. మీడియ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. వెంకటేశ్వర రావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి ఉన్నారు. అనంతరం కలెక్టరేటులో ఏర్పాటు చేసిన మీడియా సెంటరును జిల్లా కలెక్టరు జండగే ప్రారంభించారు.

21న చౌటుప్పల్‌కు మంద కృష్ణ మాదిగ రాక

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఈ నెల 21న ఆదివారం చౌటుప్పల్‌కు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ బుధవారం తెలిపారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు బోయ లింగస్వామి కోరారు.

బోనస్, రుణమాఫీని అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైతులకు కనీస మద్దతు ధరతో పాటు, బోనస్ 500 రూపాయలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు ఏర్పాటు, ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్ళేపు అడవయ్య అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో బుధవారం సిపిఐఎంఎల్ పార్టీ కార్యాలయంలో ఆ సంఘం సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి, రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, జిల్లా కమిటీ సభ్యులు మారుజోడు సిద్ధేశ్వర్, ఇక్కిరి బీరయ్య పాల్గొన్నారు.



మంత్రి పొన్నంను విమర్శిస్తే సహించేది లేదు

- బీజేపీ నాయకులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెచ్చరిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

విద్యార్థి రాజకీయాల నుండి వచ్చి తెలంగాణ కోసం పార్లమెంట్లో పోరాడిన బీసీ నాయకుడు పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను విమర్శిస్తే సహించమని ఇలాగే వ్యవహరిస్తే బీజేపీ నాయకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని ప్రభుత్వ విప్ ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హెచ్చరించారు. పొన్నంపై బిజేపి విమర్శలను ఖండిస్తు బుధవారం గుట్టలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి అదాని, అంబానీలకు ఊడిగం చేస్తున్నది మోడి అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అని యువతను మోసం చేసిన పార్టీ బిజేపి అని అటువంటి పార్టికి చెందిన నాయకులు ఇంకోసారి బీసీ నాయకుడు పొన్నం ప్రభాకర్ని విమర్శిస్తే సహించేది లేదన్నారు ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముఖ్యర్ల మల్లేష్, ఏరుకల హెమెందర్, బందారపు బిక్షపతి పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి దుపట్టి వెంకటేష్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 19వ తేది నామినేషన్ కార్యక్రమానికి ఊరికో బండి, ఇంటికో మనిషి చొప్పున హజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు, కల్లు గీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య గ్రామ శాఖా నాయకులు మేకల బాలరాజు, కోల సదానందం, ప్రదీప్ రెడ్డి, చెక్కిళ్ల శ్రీను, భింగి చంద్రయ్య మడిపల్లి అంజయ్య, పి రవి, చెక్కిళ్ళ ఉపేంద్ర, లక్ష్మి అండాలు, పోచమ్మ, జయమ్మ మాధవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు వదిలిన విద్యార్థి

- గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థికి తీవ్ర అస్వస్థత
- 5 రోజుల పాటూ మృత్యువుతో పోరాడి ఓడిన బాలుడు
- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ అయి చికిత్స పొందుతూ విద్యార్థి మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచాడు. హైదరాబాద్‌లోని రెయిన్బో ఆస్పత్రిలో ఐదు రోజులు మృతువుతో పోరాడి ప్రాణాలు విడిచారు బాలుని మృతితో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. గురుకుల పాఠశాలలో సిహెచ్ ప్రశాంత్(12) ఆరవ తరగతి చదువుతున్నాడు. ఈనెల 11న రాత్రి హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో కనీసం వెంటనే ఆసుపత్రిలో చూపించినట్లయితే తన కొడుకు బతికే వాడని వాపోయారు. ప్రిన్సిపాల్ వార్డెన్ పట్టించుకోలేదని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 27 మంది విద్యార్థులు అసవ్యవస్థకు గురయ్యారు. కొంతమందిని మెరుగైన చికిత్స కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చేర్పించి మరికొందరి పరిస్థితి విషమించిన నలుగురు విద్యార్థులను హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రి మరో ఇద్దరిని హైదరాబాదులోని మిరాకిల్ ఆస్పత్రి చికిత్స పొందుతున్న సిహెచ్ ప్రశాంత్ పరిస్థితి మరింత విషమంగా వైద్యులు చెప్పడంతో భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి తల్లిదండ్రులతో మాట్లాడి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం శనివారం బంజరహిల్స్‌లోని రెయిన్బో ఆస్పత్రికి తరలించారు. అప్పటినుంచి అక్కడే వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ మృతువుతో పోరాడుతున్నాడు. ప్రశాంత్ ఆరోగ్యం మరింత క్షీణించి మంగళవారం సాయంత్రం మృతి చెందాడని మృతుని మేనమామ సురేష్ తెలిపారు





ఫైల్..

పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

మండలంలోని జుబ్లక్పల్లి గ్రామానికి చెందిన చిన్న లచ్చి మహేష్ పారిజాత దంపతులకు ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు. మహేష్ బోరు బండి డ్రైవర్గా పారిజాత కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారి పెద్ద కుమారుడు ప్రశాంత్‌ను ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చేర్పించాడు. ఫుడ్ పాయిజన్‌కు గురి అయిన తమ కొడుకును హాస్టల్ నిర్వాహకులు పట్టించుకోవడంలేదని తల్లిదండ్రులు బంధువులు ఆరోపించారు. సుమారు రెండు లక్షల వరకు ఖర్చు చేశామని అయినా తమ కొడుకు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుడు ఎగ్జామ్ అయిపోగానే వస్తా డాడీ అని చెప్పడం ఇంతలోనే మృతి చెందడంతో తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. తమ కుమారుని పరిస్థితి ఏ ఒక్కరికి రాకుండా ప్రభుత్వం అధికారులపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకొని విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

గొంగిడి మహేందర్ రెడ్డిని అభినందించిన కేసీఆర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కో ఆపరేటివ్ సొసైటీల్లో దేశవ్యాప్తంగా ఉత్తమ అధ్యక్షునిగా ఏంపికై జాతీయ అవార్డు పొందిన నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బుదవారం అబినందిచారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన 12 సింగిల్ విండో చైర్మన్‌లతో కలిసిన గొంగిడి మహెందర్ రెడ్డి కెసిఆర్‌ను కలిశారు. కేసీఆర్ ని కలిసినవారిలో మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, ఆలేరు సింగిల్ విండో చైర్మన్ మల్లేష్ గౌడ్, భువనగిరి సింగిల్ విండో చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, యాదగిరిగుట్ట సింగిల్ విండో చైర్మన్ రాంరెడ్డి, చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, బొమ్మలరామారం సింగిల్ విండో చైర్మన్ బాల నర్సయ్య, తుర్కపల్లి సింగిల్ విండో చైర్మన్ నర్సింహారెడ్డి, రాజాపేట సింగిల్ విండో చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, నారాయణపూర్ సింగిల్ విండో చైర్మన్ జంగారెడ్డి, పోచంపల్లి సింగిల్ విండో చైర్మన్ భూపాల్ రెడ్డి, గుండాల సింగిల్ విండో వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మీ మల్లేష్ యాదవ్, బిఆర్ ఎస్ కార్మిక విభాగం యాదాద్రి జిల్లా అధ్యక్షులు యాదవ రెడ్డి తదితరులు ఉన్నారు.



35 ఏండ్లుగా ప్రజాసమస్యలపై పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు

నవతెలంగాణ-మోటకొండూర్

పేదప్రజల సమస్యలపై 35 ఏండ్లుగా నిజాయితీగా పోరాటం చేస్తున్న ప్రజానాయకుడు ఎండి జహంగీర్‌ను ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని కాటేపల్లి, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, ఉన్నత వర్గాలకు కొమ్ముకాస్తూ వారిని ఆర్థికంగా ఇంకా బలోపేతం చేస్తూ పేదలను కార్మికులను వారి సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందన్నారు. ఉన్న కార్మిక చట్టాలను వ్యవసాయ చట్టాలను, ఉపాధి హామీ చట్టాలను నిర్వీర్యం చేస్తూ పేద ప్రజలను ఇంకా పేదలుగా చూడాలనే ఉద్దేశంతో బీజేపీ పనిచేస్తోందని అన్నారు. పేద ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎర్రజెండా పార్టీలను ప్రజలు బలపరిచి పార్లమెంటుకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారికి మద్దతుగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని జయరాములు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ముత్తి రెడ్డి గూడెం. కాటేపల్లి గ్రామ శాఖ కార్యదర్శులు కొమ గాని దశరథ, దుంప సుదర్శన్, అనిత, పోశయ్య, మైసయ్య, అంజయ్య పాల్గొన్నారు.

రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

- బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట నాయకుడు ఉప్పు కృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

భువనగిరి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తీసుకొని చనిపోయిన విద్యార్థి ప్రశాంత్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని బుధవారం బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గురుకులాల్లో సరైన వసతులు కల్పించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి నాణ్యమైన భోజనం అందించాలని ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు.

నల్గొండ పార్లమెంట్ ఇన్‌చార్జిగా బాలరాజ్

నవతెలంగాణ-భువనగిరి

నల్గొండ పార్లమెంటు సేవాదళ్ ఇన్‌చార్జిగా భువనగిరికి చెందిన పిట్టల బాలరాజును నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ సేవల అధ్యక్షులు మద్దెల జితేందర్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

కలుషిత ఆహారంపై అనుమానాలు !

- విద్యార్థుల అనారోగ్యాన్ని దాచిపెట్టిన సిబ్బంది

నవతెలంగాణ-భువనగిరి/ భువనగిరిటౌన్

కలుషిత ఆహారం తీసుకున్న విద్యార్థులు అనారోగ్యానికి గురై ఓ విద్యార్థి మృతి చెందడంలో పలు అనుమానాలు బయటికి వస్తున్నాయి. ఏప్రిల్ 8వ తేదీ సోమవారం భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలకు చెందిన 6, 7, 8వ తరగతి విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లారు. హైదరాబాదులోని సాలార్జంగ్ మ్యూజియం, బిర్లా మందిర్ బిర్లా మ్యూజియంలో చూపించడానికి 250 మంది విద్యార్థులను తీసుకెళ్లారు. ఆ ఎనిమిదవ తేదీ అర్ధరాత్రి తర్వాత వారు భువనగిరికి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు తిరిగివచ్చారు. 9వ తేదీన ఇద్దరు, ముగ్గురు విద్యార్థులకు వాంతులు, విరోచనాలు అయ్యాయి. వారిని వైద్యశాలకు తీసుకెళ్లకుండా మెడిసన్ అందజేసినట్లు సమాచారం. విద్యార్థుల అనారోగ్యాన్ని కప్పిపుచ్చడం జరిగిందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. వాంతులు విరోచనాలు చేసుకుంటున్న విద్యార్థులకు స్థానికంగా వండిన కలుషిత ఆహారము, కలుషితమైన త్రాగు నీరుని అందించడంతో వారి యొక్క అనారోగ్యం తీవ్రత పెరిగింది. తప్పని పరిస్థితులలో మొదటి రోజు తెల్లవారుజామున నాలుగు గంటలకు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అంతలోనే ఒక్కొక్కరుగా విద్యార్థులు వాంతులు, విరోచనాలు చేసుకుంటూ కడుపు నొప్పి అంటూ పిట్టల్లా నేల మీద పడిపోయారు. ప్రస్తుతం మృతి చెందిన ప్రశాంత్ మొదటి రోజే అనారోగ్యం పాలైనట్లు తెలిసింది. పేదరికంతో నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే వారి ఆలనా, పాలనా చూడవలసిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి ఈ సంఘటన కారణమయ్యారు. ఆలస్యంగా ప్రభుత్వ వైద్యశాలకు తీసుకపోవడం జరిగింది. సంఘటన తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఏరియా ఆసుపత్రిని సందర్శించి విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే హైదరాబాద్కు తరలించాలని చెప్పినా వారు నాన్చుడు ధోరణి ప్రదర్శించారు. మరుసటి రోజు కూడా ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఎస్ఎఫ్ఐ సంఘం ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల యొక్క ఆహారము, మౌలిక సౌకర్యాలను పరిస్థితులను పరిశీలించారు. దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.



విద్యార్థి మృతి పట్ల ఎస్ఎఫ్ఐ ధర్నా

భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ అయి విద్యార్థి మృతి చెందడం పట్ల వారికి న్యాయం చేయాలంటూ బుధవారం ఉదయం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ హాస్టల్ గురుకుల హాస్టల్ పై నిర్లక్ష్యం చూపిస్తున్న ఆర్సిఓ రజిని ని వెంటనే సస్పెన్స్ చేయాలన్నారు. కలెక్టర్ స్పందించి, హాస్టల్లోను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి 20 లక్షలు ఎక్స్ గ్రేషియో, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్ జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంత్ కుటుంబానికి న్యాయం చేయాలని వినతి..

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ దళిత, ప్రజా సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ హనుమంతు జండేగేకి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి భాద్యులందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, దళిత ఐక్యవేదిక జిల్లా నాయకులు కర్తాల శ్రీనివాస్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థి మృతి బాధాకరం: సీపీఐ(ఎం)

ఎంపీ అభ్యర్థి జహంగీర్

గురుకుల విద్యార్థి మృతి బాధాకరమని భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ఆవేదన వ్యక్తపరిచారు. ఘటన జరిగిన వెంటనే తను ఏరియా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులకు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నానని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే కలుషిత ఆహారం తినడం వారిని మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు సరైన సమయంలో పూర్తి స్థాయిలో వైద్యం దొరకక విద్యార్థి మృతి చెందాడని ఆవేదన వ్యక్తపరిచారు. ఇలాంటి ఘటనలు జరగకుండా మెరుగైన ఆహారం, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

విద్యార్థి చనిపోవడం బాధాకరం: కలెక్టర్

గురుకుల విద్యార్థి చనిపోవడం చాలా బాధాకరమని బాలుడిని రక్షించుకోవడం కోసం ప్రయత్నం చేశామని కలెక్టర్ హనుమంత్ కె జండగే మీడియా సమావేశంలో తెలిపారు. ఈనెల 14న ప్రిన్సిపాల్ శ్రీరామ్ శ్రీనివాసన్ను సస్పెన్షన్ చేసి రెసిడెన్షియల్ స్కూలుకు ఓఎస్డీగా ఉమామహేశ్వరిని నియామకం చేసినట్లు తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్ తనిఖీలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

నేడు కాంగ్రెస్ సన్నాహక సమావేశం

చౌటుప్పల్ రూరల్: నేడు మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగే కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశానికిమండలంలో ప్రజా ప్రతినిధులు ప్రతి బూతు నుండి 30 మంది కార్యకర్తలు పాల్గొనాలని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

50 కేజీల బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అక్కినపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి రాములు , మేడి లింగయ్య లు ఇటీవల మరణించడంతో అక్కినపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరబోయిన రాజు యాదవ్ వారి కుటుంబాలను బుధవారం పరామర్శించి, 50 కేజీల చొప్పున. బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వంగూరి అంజయ్య, ఎన్. టి. వీ రిపోర్ట్ కొమ్ము గిరి,అశ్వాల శివ కుమార్,మంద మహేష్,మంద గిరి,మర్రి రాంబాబు,మర్రి దేవేందర్,బాకి నరేష్,బాకి రత్న కుమార్, బొడ్డుపల్లి నరేష్,మిడిదొడ్డి పరమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

గుండాలలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గుండాల



భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రజలను కోరారు. బుధవారం మండల పరధిలోని మరిపడిగ, సీతారాంపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండీ ఖలీల్ సీనియర్ నాయకులు అనంతుల పెద్ద రామయ్య, కొలిచెలిమ అబ్బయ్య, రమాదేవి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల ఖిల్లాగా..
నల్లగొండ తెలంగాణ సాయుధ పోరాటానికి దిక్సూచి

- ఉమ్మడి జిల్లా,భువనగిరి ఖిల్లా లో పాగా కోసం సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం
- పూర్వవైభవం కోసం అగ్రనేతల యత్నం
- 19న నామినేషన్ వేయనున్న ఎంపీ అభ్యర్థి జహంగీర్
- హాజరుకానున్న పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- సభను విజయవంతం చేయండి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలోనే ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాటానికి ఆయువుపట్టుగా నిలిచిన ప్రాంతం నల్లగొండ జిల్లా.1952 నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుల ఖిల్లాగా ఉండేది.వామపక్షాలు గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి చాలాకాలం పాటు చట్టసభలకు ప్రాతినిధ్యం వహించాయి.ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గాలు కమ్యూనిస్టులకు కంచుకోటలా ఉండేవి.నల్లగొండ, మిర్యాలగూడ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి సీపీఐ(ఎం),సీపీఐ లు లోక్‌సభలో ప్రాతినిధ్యం వహించాయి.నల్లగొండ నుంచి పీడీఎఫ్ తరపున రావి నారాయణరెడ్డి, డి.వెంకటేశ్వర్‌రావు, సీపీఐ నుంచి రావినారాయణరెడ్డి (1962), బి.ధర్మభిక్షం (1991,1996), సురవరం సుధాకర్‌రెడ్డి (1996,1998)లో విజయం సాధించారు. మిర్యాలగూడ లోకసభ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) తరపున లక్ష్మీదాస్(1962), భీంరెడ్డి నర్సింహారెడ్డి (1971,1984,1998) గెలుపొందారు.అనంతరం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మిర్యాలగూడ స్థానంలో భువనగిరి 2009లో ఏర్పాటైంది.పునర్విభజన అనంతరం తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో భువనగిరి నుంచి సీపీఐఎం తరపున నోముల నర్సింహయ్య, 2019లో చెరుపల్లి సీతారాములు పోటీ చేసిన విషయం తెల్సిందే. 2019లో జరిగిన ఎన్నికల్లో సీపీఐ తరపున గోదా శ్రీరాములు బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఒకనాడు కమ్యూనిస్టు ఉద్దండులు అసెంబ్లీకి ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహించేవారు.ఆ తరువాత మారిన రాజకీయ పరిణామాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వామపక్షాల బలం తగ్గుతూ వచ్చింది.కాగా మునుగోడు లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికలలో అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపులో కీలకంగా మారిన విషయం తెల్సిందే.ఈ ఎన్నికలతో తిరిగి కమ్యూనిస్టు పార్టీలు అటు రాష్ట్రంలోను....ఇటు జిల్లాలోనూ తమ ఉనికిని చాటుకున్నాయి.మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో జత కట్టిన వామపక్షాలు అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం చెరో దారిపట్టాయి. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే సీపీఐ.. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్‌తో జత కట్టింది. తమకు ఓటు బ్యాంకు ఉన్న సీటు భువనగిరి, నల్లగొండ స్థానాల్లో ఒకటైన కేటాయించాలని సీపీఐ కోరింది. అయితే సీట్ల కేటాయింపు విషయంలో కాంగ్రెస్ నుంచి ఎలాంటి సానుకూల సంకేతాలు అందకపోవడంతో ఇండియా కూటమి పొత్తులో భాగంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని సీపీఐ నిర్ణయించినట్టు తెలుస్తోంది.

ఒంటరి పోరుకు సిద్ధమైన సీపీఐ(ఎం)

అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిపోరు సాగించిన సీపీఐఎం..భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఒంటరి పోరుకు 'సై'అంటోంది. మరోసారి పోరుగడ్డపై ఎర్రజెండాను ఎగురవేయాలన్న ఉత్సాహంతో ఒంటరిపోరు చేస్తోంది. భువనగిరి నియోజకవర్గం నుంచి సీపీఐఎం జిల్లా కార్యదర్శి జహంగీర్‌ను బరిలోకి దింపింది. ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాల్లో సీపీఐఎంకు చెప్పుకోదగిన బలం ఉంది. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని పలు అసెంబ్లీ నియోజక వర్గాల్లో గతంలో ఒంటరిగా, టీడీపీతో పొత్తులో ఎమ్మెల్యేలుగా గెలిచారు. భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని ఇబ్రహీంపట్నం, తుంగతుర్తి, జనగామ, నకిరేకల్ నుంచి సీపీఐఎం చట్టసభలకు ప్రాతినిధ్యం వహించింది. భువనగిరి, ఆలేరులో గతంలో పీడీఎఫ్ ఎమ్మెల్యేలు గెలిచారు. ఈ నేపథ్యంలో పోరాటాల గడ్డ నుంచి ఎండీ.జహంగీర్‌ను బరిలోకి దింపింది.జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో భాగంగా సీపీఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తోంది. అయితే రాష్ట్రంలో తాను పోటీ చేస్తున్న భువనగిరి మినహా మిగిలిన 16 నియోజకవర్గాల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై కేంద్ర కమిటీ కసరత్తు చేస్తోంది. భువనగిరిలో మాత్రం పోరు తప్పదని నేతలు చెబుతున్నారు. ఇక్కడ కాంగ్రెస్‌తోనే తమ పార్టీకి ప్రధాన పోటీ అని నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే భువనగిరి స్థానం నుంచి తమకు మద్దతు ఇవ్వాలని సీపీఐఎం రాష్ట్ర నాయకత్వం సీపీఐని కోరుతోంది. ప్రగతిశీల వామ భావజాలం కలిగిన నేతలు.. భావ సారూప్యం కలిగిన సీపీఐ(ఎం)కు మద్దతు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

ఉద్యమాల గడ్డ భువనగిరిపైనే గురి.....

పోరాటాల పురిటి గడ్డలో ఎర్ర జెండాను రెపరెపలాడించిన సీపీఐ(ఎం) పోరాటస్ఫూర్తితో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పాగా కోసం పోరాడుతోంది. ఎన్నికల్లో తన ఓటుబ్యాంకును బలోపేతం చేసుకునేందుకు సీపీఐఎం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. పార్లమెంట్‌పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులను ఇన్‌చార్జిలుగా నియమించింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న సీనియర్ నేతలను కన్వీనర్, కో కన్వీనర్‌లుగా ప్రకటించింది.

నియోజకవర్గాలకు ఇన్‌చార్జిల నియమాకం..

పార్టీ నేతలందర్ని ఇన్‌చార్జిలుగా నియమిస్తూ ప్రచారాన్ని మొదలుపెట్టింది.భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జిగా సీపీఐఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములును పార్టీ నియమించింది.భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని



నియోజకవర్గాల్లోనూ పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహించింది.భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీగా పాలడుగుభాస్కర్, ఆలేరు నియోజకర్గానికి టి.సాగర్, నకిరేకల్‌కు జి.నాగయ్య, తుంగతుర్తికి మల్లు లక్ష్మి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి జాన్‌వేస్లీ, జనగామ నియోజకవర్గానికి ఎండి.అబ్బాస్, మునుగోడు నియోజకవర్గానికి జూలకంటి రంగారెడ్డి లను నియమించింది. వీరంతా లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యే వరకు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ, గతంలో సీపీఐఎం ప్రజాప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించిన వారిని కలుస్తూ, పార్టీ బలోపేతంతో పాటు అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించనున్నారు.ప్రస్తుతానికి అన్ని నియోజకవర్గాల్లో అంతర్గతంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలపై సమావేశాలు పూర్తయ్యాయి.

19న నామినేషన్ దాఖలు... భారీ రోడ్ షో

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ఈ నెల19న భువనగిరిలో నామినేషన్ వేయనున్నారు. భువనగిరి పట్టణంలోని రైల్వేస్టేషన్ నుండి జగదేపూర్ చౌరస్తా వద్ద వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీ అనంతరం బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎస్.వీరయ్యతో పాటూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, కేంద్ర, రాష్ట్ర నాయకులు, నల్లగొండ సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జున్‌రెడ్డి పలువురు హాజరవుతున్నారు.


నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నామినేషన్ దాఖలు కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలన్నారు. ఎండలు తీవ్రత వల్ల ఉదయం 10 గంటల వరకే కార్యకర్తలు,డప్పు కళాకారులు చేరుకోవాలని పేర్కొన్నారు.భువనగిరిలో సీపీఐ (ఎం) పోటీ చేయడాన్ని స్వాగతిస్తూ కవులు, కళాకారులు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ వాదులతో పాటు కార్మికులు మద్దతు పలుకుతున్నారనితెలిపారు.భారీర్యాలీతో నామినేషన్ వేసిన అనంతరం కేంద్రపార్టీ నేతలతో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు.

నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాలు రెండు కండ్లు

- కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల కోసం పాకులాడరు
- నేను హోం మంత్రిని అయితే జగదీశ్ రెడ్డి జైలుకు పోతడు
- భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డ
- భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో గల నకరేకల్ మునుగోడు నియోజకవర్గాలు తనకు రెండు కండ్ల లాంటివని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డ అని పేర్కొన్నారు. ఈ గడ్డపై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. నాకు కావాల్సింది అడుక్కోనని పనిచేసే అధిష్టానం నుండి లాక్కుంటానన్నారు నేను మోం మంత్రిని అయితే మొదట జగదీశ్ రెడ్డిని జైల్లో వేస్తానన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పదవుల కోసం పాకులాడే వ్యక్తులు కాదన్నారు. ప్రజల కోసం పదవులను సైతం స్వజించడానికి సిద్ధంగా ఉంటామన్నారు మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాలలో ఎంపీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీని ఏ నియోజకవర్గ నుండి అత్యధికంగా వస్తుందో చూడాలని మెజార్టీలో నకిరేకల్ వర్సెస్ మునుగోడు అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. నకిరేకల్ గడ్డకు ఓ చరిత్ర ఉందని, ఇది టైగర్ జోన్. పులులు ఉండే ప్రాంతమని ఎవరికీ భయపడమని ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో జేఏసీ మాజీ చైర్మెన్ కోదండరాం, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, కొండేటి మల్లయ్య, ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ నామినేషన్‌కు వేలాదిగా తరలిరండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-మర్రిగూడ



సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఈనెల 19న భువనగిరిలో నామినేషన్ వేస్తున్న ఎండి.జహంగీర్ నామినేషన్‌కు వేలాదిగా తరలిరావాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో జహంగీర్‌ను గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడే నాయకుడు ఎండి.జహంగీర్ అని అన్నారు. దేశంలో ఎర్రజెండా అవసరం ఎంతైనా ఉందని ప్రశ్నించే పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపితే ప్రజా సమస్యలపై నిలదీస్తారని తెలిపారు. గతంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కమ్యూనిస్టుల దేనని అన్నారు. అనునిత్యం పేద ప్రజల కోసం పేద ప్రజల సమస్యల కోసం పోరాడే జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, శివన్నగూడెం గ్రామ కార్యదర్శి మహిళా సత్తయ్య, నాయకులు అపనగోని యాదయ్య,పళ్ళ నరసింహ, మానుపాటి యాదయ్య, ప్రకాష్ నరేందర్, గుణగోని నగేష్, సోమయ్య, శ్రీశైలం, తదితరులు, పాల్గొన్నారు.

ప్రజాధనం వృథా.. ఉపయోగంలో లేని శ్మశాన వాటిక

- ఏళ్ల తరబడి నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



అధికారుల నిర్లక్ష్యం మూలంగా లక్షలాది ప్రజాధనం వెచ్చించి నిర్మించిన శ్మశాన వాటికలోని స్నానపు గదులు ఏండ్ల తరబడి నిరుపయోగంగా ఉంటున్నాయి. మండల కేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన శ్మశాన వాటిక స్నానపు గదులు నీటి వసతి లేని కారణంగా నిరుపయోగంగా ఉన్నాయి. నీటి వసతి కల్పించాల్సిన గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండడంతో సంవత్సర కాలంగా స్నానపు గదులు ప్రజలకు ఉపయోగపడకుండా ఉన్నాయి. స్నానపు గదుల్లో కాంట్రాక్టర్ నిర్మించిన నల్లాలు, లైట్లు, షవర్లు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన గ్రామపంచాయతీ సిబ్బంది నీటి ట్యాంకర్ల ద్వారా నీళ్లు తీసుకువచ్చి చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది శ్మశాన వాటికపై సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దహన వాటికల్లో దహనం చేసిన మృతదేహాలకు సంబంధించిన అస్తికలు, బూడిద ఎత్తిపోయకపోవడంతో తిరిగి అదే బూడిదలో మరో శవాన్ని కాల్చలేక మైదాన ప్రాంతంలో కాల్చుకుంటున్న పరిస్థితి నెలకొంది.



త్వరలో నీటి వసతి కల్పిస్తా: పంచాయతీ కార్యదర్శి నరేష్

వీలైనంత తొందరలోనే శ్మశాన వాటికలోని స్నానపు గదులకు నీటి వసతి పైప్ లైన్ ద్వారా కల్పిస్తానని పంచాయతీ కార్యదర్శి నరేష్ తెలిపారు. స్మశాన వాటికకు నీళ్లు పోయే పైపుల్లో వేర్లు కూరుకపోవడం వల్ల నీళ్లు పోవడం లేదు. వీలైనంత తొందరలో పని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తా.

శ్రీకాంత్ కుటుంబానికి భరోసా ఇచ్చిన మంత్రి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం దుప్పలపల్లి వద్ద 20 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిప్పర్తికి చెందిన శ్రీకాంత్ మృతి చెందాడు. గర్భవతి అయినా అతని భార్య సుమలత ఇటీవల జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చేరి కవల పిల్లలకు జన్మనిచ్చింది. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి చేరుకొని సుమలతను పరామర్శించి



కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మెన్ బురి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నామినేషన్ ర్యాలీ, సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల 19వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ ర్యాలీ, సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో మంగళవారం రాత్రి కాటమయ్య నగర్‌లో ఆపార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రం ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌కి ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, మోరిగాడి రాజు, వడ్డేమాన్ విప్లవ్, కూరెళ్ళ రవి, మొరిగాడి అశోక్, మొరిగారి అంజయ్య, మార్గం వెంకటేష్, సరిత, మంజుల, అంజమ్మ, చంద్రకళ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం



పెద్దఅడిశర్లపలి..

పెద్దఅడిశర్లపల్లి: శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా బుదవారం ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలలో గల రామాలయాలు భక్తుల సంకీర్తనల, భజనల నడుమ జయజయరామా జగదభిరామ నామ స్మరణతో మారుమోగాయి. ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తముల మంత్రోచ్చరణల,భక్తుల జయ జయ ధ్వానాల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండుగలా, అంగరంగ వైభవంగా జరిపించారు. పుర ప్రజలు కళ్యాణ వేడుకలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

డిండి : డిండి మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలను అంగరంగ వైభవంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని డిండి, గోనకొల్లు, చెరుకుపల్లి, బొల్లనపల్లి, గౌరారం, కామేపల్లి, గోనబోయినపల్లి, ఖానాపురం, దాసరి నెమలిపూర్, కందుకూర్, రహమంతపూర్, వావిల్ కొల్లు గ్రామాలలో ప్రజలు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వేడుకలను నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో కట్టెకొమ్ముల జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డిండి, గోనకొల్లు గ్రామాల్లో గ్రామ పూజారి చెరుకుపల్లి అజయ్ శర్మ, చెరుకుపల్లి, బొల్లనపల్లి గ్రామాల్లో చెరుకుపల్లి శ్రీనివాస్ శర్మ పూజా కార్యక్రమం జరిపించారు. అన్ని గ్రామాల్లో స్వామి, అమ్మవారికి విశ్వహిందూ పరిషత్ వారు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ల కేశవులు, చంద్రకళ, గాదె కుమారస్వామి, హైమావతమ్మ, కాసం రామస్వామి, లలితమ్మ, యంపిటిసి ఆమనగంటి రాధిక కృష్ణ, పద్మసుధ, కుమారి, సంధ్య, శ్రీనివాస్ రెడ్డి, రఘుమారెడ్డి, వెంకట్ రెడ్డి, రుక్మారెడ్డి, అడపాల జంగారెడ్డి, సుస్యాండ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : స్థానిక సీతారామచంద్రస్వామి



చండూరు...

వారి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వంశ పారంపర్య ధర్మకర్తలు, అర్చకులు కందాల కృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యులు చక్రాచార్యులు పూజలు నిర్వహించారు. కళ్యాణంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న దంపతులు, పట్టణ పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు పులిపాటి ప్రసన్న దంపతులు, స్వర్ణకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు కటకం రమేష్ దంపతులు, కుంభం లక్ష్మణ్ దొర




మిర్యాలగూడ..

దంపతులు, కుంభం రాజు దొర కళ్యాణం లో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున సాగింది. అన్నదాన కార్యక్రమంలో కర్నాటి శ్రీనివాస్, రావిరా నగేష్, రావిరాల ఓంకారం, రవిరాల నగేష్ , పనస నరసింహ, తిరందాసు శ్రీను, రావిరాల శ్రీను, దుస్స గణేష్, గంజి నర్సింహా, చిట్టిప్రోలు వెంకటేష్, చిలుకూరి చంద్రశేఖర్, బుచ్చాల, లింగయ్య, చెనగాని శేఖర్, అలాగే ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో బుధవారం శ్రీరామ పండుగ వేడుకలను కనుల పండుగ నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజల్లో పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పలువురు దంపతులు పాల్గొని కళ్యాణ వేడుకలు చేపట్టారు. కళ్యాణ వేడుకలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య సోమన్న జానకి రాముడు,. వెంకన్న అంజి విక్రం,సత్తి తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలోని ఇసుక బావి గూడెం గ్రామపంచాయతీ లో గల రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం రోజు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య,పిఎసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ధూప దీప నైవేద్యాలతో గ్రామ ప్రజలందరూ వీక్షిస్తుండగా అయ్యగారి వేదమంత్రాలతో అపురూపంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నిమ్మల గోవిందమ్మ నాగిరెడ్డి,మాజీ ఉపసర్పంచి పిట్టల అనిల్, కేతనపల్లి రేణుక ఎల్లారెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: శ్రీరామనవమి పురస్కరించుకొని బుధవారం మండలంలోని నారాయణపురం పుట్టపాక రాచకొండ



సంస్థాన్‌నారాయణపురం....

గుడిమల్కాపురం చిల్లాపురం లచ్చమ్మ గూడెం సర్వేలు తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు. కల్యాణ వేడుకల్లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి లక్ష్మి ,భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు వడ్డేపల్లి రాములు,, బంధువుల బాలకృష్ణ, ముద్దంగుల నరసింహ, జక్కలి ఐలయ్య, మన్నే నర్సిరెడ్డి, ఏపూరి సతీష్, పాలకుర్ల సతీష్, పాలకుర్ల యాదయ్య, సాదు వెంకన్న, వీరమల్ల ఓంకార్,పాలకుర్ల గిరి, తదితరులు ఉన్నారు.

జహంగీర్‌కు ఓటేయండి


నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నిరంతరం ప్రజాఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా పోరాటాల చేస్తూ నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిజహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై మి అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవికోరారు. మండల కేంద్రంలో సిపి ఐ ఎం కార్యాలయంలో సోషల్ మీడియా బాధ్యులతో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరు కూడా జహంగీర్ చేసిన ప్రజా పోరాటాలు చేసిన చరిత్ర కలిగిన వ్యక్తులు లేరన్నారు. ఆ ఘనత కేవలం కమ్యూనిస్టు పార్టీ కి మాత్రమే ఉందన్నారు. . ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా కన్వీనర్ పుచ్చకాయల నర్సిరెడ్డి నియోజక వర్గ కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, చింతపల్లి బయన్న, రవి ,పరమేష్ సైదులు, గోపిపాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జనార్దన్ రావు దుర్మరణం

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణం పానగల్ రోడ్ శ్రీనగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ నేత జనార్దన్ రావు(48) బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పానగల్ బై పాస్ నుండి దుప్పలపల్లి వెళ్లే మార్గ మధ్యలో కారు బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైకుపై వెళ్తున్న జనార్దన్ రావు కు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. టీడీపీ ఆవిర్భావం నుండి అందులో చురుకైన నేతగా ఎదిగారు. కాలక్రమంలో బీఆర్ఎస్‌లో చేరిన జనార్దన్ రావు గత మున్సిపల్ ఎన్నికల్లో శ్రీనగర్ కాలనీ నుండి పోటీ చేసి ఓటమి చెందారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కంచర్ల బ్రదర్స్ దిగ్భ్రాంతి....

జనార్దన్ రావు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారన్న సమాచారం తెలిసిన కంచర్ల బ్రదర్స్ ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నల్లగొండ లోకసభ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి లతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నేతలు కాంచనపల్లి రవీందర్ రావు, పట్టణ ఉపాధ్యక్షురాలు యాటా జయప్రద రెడ్డి లు సంతాపం ప్రకటించారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా లింగస్వామి

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన మొగుదాల లింగస్వామి (శంభు) ను మునుగోడు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య నియామక పత్రంలో అందజేశారు . ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించినరాష్ట్ర ఉపధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి ,మాజీ ఎంపీ బూర నర్సన్న గౌడ్ , జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
గురువారం | ఏప్రిల్ 18. 2024 | www.navatelangana.com

శంకరయ్య శ్రీనివాసులకు సన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం సందర్భంగా బొడ్రాయి హనుమాన్ టెంపుల్ దగ్గర, ఇందిరా ప్రియదర్శిని అవార్డు గ్రహీత, కవి, రచయిత డాక్టర్ శ్రీనివాస్, ఆలేరు మున్సిపల్ చేర్మెన్ వవస్పురి శంకరయ్యలని శాలువాతో హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి శంకర్, అడ్వకేట్ సీసా శ్రీనివాస్, చిరిగే శ్రీనివాస్, నంద గంగేష్, ఎలుగల వెంకటేష్, నామాల వెంకటేష్, బందల పద్మ భక్తులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి మృతి పట్ల అడ్డ గూడూరు మండల కేంద్రములో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ మాట్లాడారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం రూ.15 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న రజిని గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొందని ఆర్సిఓ పర్యవేక్షణ లోపంతో గురుకుల పాఠశాలల్లో నిరంతర ప్రక్రియగా ఫుడ్ పాయిజన్ జరుగుతుందని ఘటనకు కారణమైన ఆర్‌సిఓను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్ యూనియన్ మండల నాయకులు చెరుకు శివరాజ్ ,జిల్లా రాకేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ మహారాజ్, చిప్పలపల్లి ధనుష్, సూరారం సోహిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ధరణి ఆపరేటర్లతో నెట్‌సెంటర్ నిర్వాహకుల కుమ్మక్కు..!

- అధికారులతో కుమ్మక్కై లావాదేవీలు చేస్తున్న బ్రోకర్లు
- ధరణి ఆపరేటర్ల చేతిలోనే..
- డాటాని రెవెన్యూ సిబ్బందినే బయటకి ఇస్తున్నారా..?
- తీసుకున్న డబ్బులు అధికారుల పేరు చెప్పి తీసుకుంటారా..? లేదా అధికారులు చెప్తే తీసుకుంటారా..?

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వ్యవసాయ భూముల రికార్డులు ధరణి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసి పట్టా పాస్‌బుక్కులను రైతులకు ఇబ్బందులు లేకుండా సరైన సమయంలో సులభతరం చేయడానికి గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది.రెవెన్యూ రికార్డులు మొత్తం ధరణిలో నమోదు చేసింది. అప్పటినుంచి రైతులకు భూముల రికార్డుల నమోదు, అమ్మకం, కొనుగోలు,ఫౌతి వంటి వివరాలు ధరణిలో దరఖాస్తు చేసుకొని రెవెన్యూ కార్యాలయంలో స్లాట్‌బుక్ చేసుకొని,ఆ తేదీనాడు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుండేది.గతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వ్యవసాయ భూముల రికార్డులు రిజిస్ట్రేషన్ చేసుకునేవారు.రైతులకు అందుబాటులో ఉండే విధంగా మండల రెవెన్యూ కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ప్రత్యేక ధరణి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు సులభతరం చేసింది. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ఎవరికీ డబ్బులు ఇవ్వకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని పనులు సులభతరం చేసుకోవడానికి ధరణి పోర్టల్‌నీ తీసుకువచ్చినట్లు గత ప్రభుత్వం తెలియజేసింది. లంచాలు, అవినీతి, అక్రమాలు ప్రభుత్వ కార్యాలయాలలో జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కొత్త ప్రయత్నాలు చేసినా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో బ్రోకర్లు, కొందరు ప్రభుత్వ సిబ్బంది, ఆన్ లైన్ దరఖాస్తు చేసే ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకులు, కొందరు మీసేవ ఆపరేటర్లు రెవెన్యూ కార్యాలయాలలో మధ్యవర్తిత్వం చేస్తూ అధికారులతో మాట్లాడి ఎంతో కొంత ఇచ్చి మీ పని చేసి పెడతామని డబ్బులు తీసుకుంటున్నారు.

అధికారులతో కుమ్మక్కై లావాదేవీలు చేస్తున్న బ్రోకర్లు

బ్రోకర్లు,మధ్యవర్తిత్వం చేస్తున్న వ్యక్తులు తీసుకున్న డబ్బులు అధికారుల పేరు చెప్పి తీసుకుంటారా..? లేదా అధికారులు చెప్తే తీసుకుంటారా..?తీసుకున్న డబ్బులు రెవెన్యూ కార్యాలయాలలో ఎవరెవరికి అందుతున్నాయి అని ఆరా తీయాల్సి ఉంది.సూర్యాపేట జిల్లాలో కొన్ని మండలాలలో ధరణి పోర్టల్‌లో వ్యవసాయ రికార్డులు దరఖాస్తు చేసుకున్న తర్వాత రెవెన్యూ కార్యాలయాలలో కొందరు సిబ్బందికి, ధరణి ఆపరేటర్లకు డబ్బులు చెల్లిస్తేనే పనులు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తు న్నాయి.కొందరు రెవెన్యూ అధికారులు చెప్పిన ఇంటర్నెట్ సెంటర్లలో మాత్రమే దరఖాస్తు చేసుకుని వస్తే ధరణి నమోదులో పట్టా పాస్‌పుస్తకాల వివరాలు నమోదు చేస్తున్నారని,రైతులు వారికి నచ్చిన వారి వద్ద ఆన్ లైన్ చేసుకొని వస్తే రిజెక్టు చేస్తున్నా రన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.రెవెన్యూ అధికారులు కొందరు ఇంటర్నెట్ సెంటర్ల నిర్వాహకులతో కుమ్మక్కు అవుతున్నారని మరికొన్ని కార్యాలయాలలో ధరణి ఆపరేటర్లతో ములాఖత్ చేసుకొని వారికి నచ్చిన విధంగా ధరణిలో మార్పులు చేస్తూ రికార్డులను తారుమారు చేస్తున్నారని సమాచారం.

ధరణి ఆపరేటర్ల చేతిలోనే..

వ్యవసాయ రికార్డులను ఏమి చేయాలన్నా రెవెన్యూ అధికారులు,ధరణి ఆపరేటర్ల చేతిలో ఉంటుంది.రెవెన్యూ కార్యాలయంలో ధరణి దోపిడీ రెవెన్యూ అధికారులకు తెలిసి జరుగుతుందా తెలియకుండా తెరవెనుక కొందరు రెవెన్యూ సిబ్బంది దోపిడీకి పాల్పడుతున్నారా అధికారులు పర్యవేక్షించాల్సి ఉంది.వాస్తవానికి తమ ఇష్టమొచ్చిన చోట ధరణి ఆన్‌లైన్ నమోదు చేసుకుని రెవెన్యూ కార్యాలయంలోని ధరణిని వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.మండల కార్యాలయం నుంచి మొదలుకొని జిల్లా కార్యాలయం వరకు ధరణి దోపిడీ ఇష్టానుసారంగా సాగుతున్నట్లు సమాచారం.కొందరు ఇంటర్నెట్ నిర్వాహకులు తాము అడిగినంత డబ్బులు చెల్లిస్తే మీ వ్యవసాయ భూముల రికార్డులు పట్టాపాస్ పుస్తకాలలో నమోదు చేసి ఇస్తామని అందినకాడికి దండుకుంటున్నారు.రెవెన్యూ డాటా రెవెన్యూ కార్యాలయాలలోనే ఉండాలి కానీ బయట ఉండే కొన్ని ఇంటర్నెట్ సెంటర్లలో కొన్ని రెవెన్యూ కార్యాలయాలకు సంబంధించిన డేటా ఉండడంపై పలు అనుమానాలకు తావిటీస్తోంది. కొన్ని ఇంటర్ నెట్ సెంటర్లలో పూర్తి రెవెన్యూ డాటా ఉన్నట్లు సమాచారం.

డాటాను రెవెన్యూ సిబ్బందినే బయటకి ఇస్తున్నారా..?

డాటా మొత్తాన్ని రెవెన్యూ కార్యాలయ సిబ్బందినే బయటికి ఇస్తున్నారా.తమ ఇష్టానుసారంగా రెవెన్యూ డాటాను బయటి వ్యక్తులకు ఏ విధంగా ఇచ్చారని పలువురు అనుమాని స్తున్నారు.కొందరు ధరణి ఆపరేటర్లు, ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకులు మండలాలలో కుమ్మక్కవుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ కార్యాలయాలలో అధికా రులకు తెలియకుండా కొందరు రెవెన్యూ సిబ్బంది. దోపిడీకి పాల్పడుతున్న వారిపై నిఘా ఏర్పాటు చేసి అవినీతి లేని రెవెన్యూ కార్యాలయాలుగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయదారులు, ప్రజలు కోరుతున్నారు.

ధరణి రిజిస్ట్రేషన్ దోపిడీని అరికట్టాలి..
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం
జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



ధరణి రిజిస్ట్రేషన్లలో రెవెన్యూ కార్యాలయాలలో కొందరు అధికారులు దోపిడికి పాల్పడుతున్నారు.రిజిస్ట్రేషన్ల కోసం రెవెన్యూ కార్యాలయానికి వెళితే డబ్బులు చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తెలిసింది. రెవెన్యూ ధరణి రిజిస్ట్రేషన్లలో బ్రోకర్ల దందా ఎక్కువగా ఉంది.అధికారులు స్పందించి మధ్యవర్తిత్వం చేస్తున్న బ్రోకర్లపై శాఖాపరమైన చర్యలు తీసు కోవాలి.అధికారులకు తెలియకుండా దోపిడీకి పాల్పడుతున్న కొందరు రెవెన్యూ సిబ్బందిపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలి.

ప్రజాస్వామ్య రక్షణకు బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



నవతెలంగాణ-మోత్కూర్

ప్రజాస్వామ్య రక్షణకు బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపు కోసం వామపక్ష, ప్రజాతంత్ర లౌకిక వాదులు కలసి రావాలని, పిలుపు నిచ్చారు. బుధవారం మోత్కూర్ మండ లం పాలడుగు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజాసమస్యలపై పోరాడుతున్న భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, గుంటోజు యాదయ్య, అనసూర్య, గంటెపాక బుచ్చిరాములు, నర్సమ్మ, వెండి మాధవి, ఇటికాల లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్‌షోను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్



నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ ఈనెల 19న నామినేషన్ వేస్తున్న సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రోడ్‌షో కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు, అభిమానులు పార్టీ శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం రామన్నపేట మండలంలోని కక్కిరేణి, ఎన్నారం గ్రామాలలో సిపిఎం అభ్యర్థి గెలుపును కోరుతూ గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వేముల సైదులు, శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, ఎస్.పి ఆర్.డి జిల్లా నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, కన్నెబోయిన మంగమ్మ, మంజుల, రాములు ఎన్నారం ఆ పార్టీ కార్యదర్శి ఆనుగంటి రవి, చిట్టి మాల శేఖర్, ఎన్నారం గ్రామ ఎన్‌పి ఆర్‌డి అధ్యక్షుడు జడల లక్ష్మణ్, కలకోటి ధనమ్మ అవనగంటి కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం మండల అధ్యక్షునిగా పాండు



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన కళ్లెం పాండును సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం అధ్యక్షునిగా జాతీయ యువజన అధ్యక్షులు పల్లె రవికుమార్ గౌడ్ బుధవారం నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళ్లెం పాండు మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం హక్కుల కోసం అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. జాతీయ అధ్యక్షులు పల్లె రవికుమార్ గౌడ్ గారికి నాయకులు మహేందర్ గౌడ్‌కి, పెంటయ్య గౌడ్‌కి గౌడ సంఘ బంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్‌గా జగన్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్‌గా చౌటుప్పల్ మండలం ఎనగండితండకు చెందిన పానుగోతు జగన్ ను బుధవారం నియమించారు. నా నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టేం నవీన్ మునుగోడు అసెంబ్లీ కోఆర్డినేటర్ మారేపల్లి కుమార్ లను కృతజ్ఞతలు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సోషల్ మీడియా కోఆర్డినేటర్లను నియమించినట్టు రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టేం నవీన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తానని జగన్ అన్నారు.

చింతల దామోదర్ రెడ్డిని అభినందించిన కేసీఆర్



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాదులో బుధవారం అభినంది ంచారు. ఇటీవల పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డిపై అవినీతి మోపడంతో చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డిని తొలగించారు. కో-ఆపరేటివ్ సొసైటీ ట్రిబ్యునల్‌లో గెలిచి మళ్లీ తిరిగి చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డి నియమకం అయ్యారు. ఈ సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా సింగిల్ విండో చైర్మన్లు కెసిఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థి మృతి బాధాకరం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థి మృతి బాధాకరమని, ప్రిన్సిపాల్‌తో పాటు బాధ్యులందరిని విధుల నుండి తొలగించాలని సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి మృతి మానవత్వానికే తీరని కలంకమన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న ఆరవతరగతి విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్, హాస్టల్ ప్రిన్సిపాల్, వార్డెన్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అస్వస్థతకు గురయ్యారని, సకాలంలో పూర్తి స్థాయి వైద్య సేవలు అందక అకాల మరణం చెంది,కన్నవారికి కడుపు కోత మిగిల్చారన్నారు.బాధ్యులను గుర్తించి, విధుల నుండి తొలగించి వేయాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘోరాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత్ తల్లిదండ్రులకు ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేసియా అందించాలని, ఆ గురుకులంలో చదివే విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉన్నతాధికారులు పూర్తి భరోసా కల్పించాలన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను బుధవారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ప్రధాన ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రంలోనే రెండో భద్రాదిగా పేరుగాంచిన రామగిరి సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. అంతకుముందు రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వగృహం నుండి స్వామివారికి తలంబ్రాలను బ్యాండ్ మేళాలతో గుడిలోకి తీసుకొచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర రోడ్లు భవనములు, సినిమా టో గ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య తిలకించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మెన్ చకిలం వేణుగోపాలచారి, దేవాలయ ఈవో, పాలక మండలి సభ్యులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి , పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేతపల్లి : ఎన్ని కష్టాలు ఎదురైనా నమ్మిన సత్యశీలత, ధర్మనిరతిని ఆచరించి చూపిన శ్రీరాముని జీవితం స్ఫూర్తిదాయకమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.శ్రీరామనవమి కల్యాణ వేడుకల పర్వదినం సందర్భంగా బుధవారం కేతేపల్లి మండలంలోని బండపాలెం గ్రామంలో సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మారం బిచ్చం రెడ్డి ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సుందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా మాధవరెడ్డి బత్తుల దయాకర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మే రెడ్డి ప్రవీణ్ రెడ్డి, బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మున్సిపాలిటి పరిధిలోని 10 వ వార్డులో కౌన్సిలర్ సిలువేరు మౌనిక శేఖర్ సొంత నిధులతో గత కొన్ని సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న రామాలయాన్ని పూర్తిచేసి బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తేరేట్ పల్లి హనుమంతు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య,రేముడాల లింగస్వామి, సిలువేరు మౌనిక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : శ్రీ సీతారామచంద్రస్వామి కరుణాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆకాంక్షించారు బుధవారం శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శివాలయంలో సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా మండలంలోని నోముల గ్రామంలో జరిగిన కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా దేవాలయాల చైర్మన్లు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్ని కష్టాలు ఎదురైనా నమ్మిన సత్య శీలత ధర్మ నీరతుని ఆచరించి చూపిన శ్రీరాముని జీవితం స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. బుధవారం శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని రాముల వారి దేవాలయంలో సీతారామ కళ్యాణం ఉత్వంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

దేవరకొండ :ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్య పాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పాలకుడని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం మండలంలోని కొండ భీమనపల్లి ఇదంపల్లి గ్రామంలో నిర్వహించిన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవ పాల్గొన్నారు . వేద పండితుల ఆశీర్వాదం తీసుకోని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను అలయ కమిటీలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ లు డా.దూదిపాల వేణుధర్ రెడ్డి, జాల నరసింహ రెడ్డి, సిరాజ్ ఖాన్, ముక్కమల్ల వెంకటయ్య, ఎంపీపీ జాన్ యాదవ్, గాజుల ఆంజనేయులు, వనపర్తి మురళి, గాజుల రాజేష్, సిరాందాసు కృష్ణయ్య, దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, కిన్నెర హరికృష్ణ, పొన్నెబోయిన సైదులు, చిత్రం ప్రదీప్, గాజుల మురళీ, తదితరులు పాల్గొన్నారు. కోదండ రామాలయం, మండలంలోని ఇదంపల్లి లో శ్రీరామనవమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు. పట్టణంలోని పాత రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహెూత్సవ సందర్భంగా బిజెపి నల్గొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్ యాదవ్, నేతాల వెంకటేశ్వర్లు, కర్నాటి సురేష్, వాస్కుల సుధాకర్, జల్దా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్: శ్రీరామనవమి సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట పట్టణంలో, మండలంలోని సైదాపురం, మైలర్ గూడెం, వంగపల్లి గ్రామాల్లో, గుండాలం మండలం సీతారాంపురం, మాసాన్ పల్లి, గ్రామంల్లో, ఆలేరు మండలం సాయిగూడెం గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా మైలర్ గూడెం గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ నిర్వాహకులు బీర్ల ఐలయ్య అనిత దంపతులకు శాలువకప్పి స్వామి వారి ఆశీర్వాదం ఇచ్చారు.



చౌటుప్పల్: దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ స్థలంలో శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహెూత్సవానికి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయకమిటీ ఆధ్వర్యంలో రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులను మెమెంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం-లత దంపతులు, దేవాలయకమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చిక్క నర్సింహ, మొగుదాల రమేశ్‌గౌడ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, ధర్మకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ : శ్రీరామనవమి వేడుకలు బుధవారం మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి మిర్యాలగూడ పట్టణంలోని వాడవాడన సీతారాముల కల్యాణ మహెూత్సవం నిర్వహించారు. పట్టణంలోని రామాలయం దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ భార్గవ్, గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, ఆయా గ్రామాల్లో ప్రజాపతినిధులు పాల్గొన్నారు.